కథ

# స్ఫూర్తి

''ఏమిటండీ. వాకింగ్‌కెళ్ళి ఇంతసేపా. దండపాణి అన్నయ్య మిమ్మల్ని వదల్లేదా ఈరోజు'' భర్తను అడిగింది సరళ.

''వాడు తొందరగానే వదిలాడుగాని సరళా, ఎదురింట్లో ఎవరైనా క్రొత్తవారు దిగారా?'' కుతూహలంగా అడిగాడు మూర్తి.

''అవునండీ. నాకూ ఇంకా పరిచయం కాలేదు. తల్లీకూతుళ్ళు కనిపిస్తున్నారు. ఆ అమ్మాయికి తండ్రి లేనట్లుంది. ఇంటిపనీ, బయటిపనీ వాళ్ళిద్దరే చేసుకొంటున్నారు. ఇద్దరూ చూడ్డానికి చాలా బాగుంటారు. అయినా మీరెందుకు వారిగురించి అడిగారు?''

''నేను వాకింగ్ నుంచి వస్తూంటే ఆ యింట్లోంచి పాట వినిపించింది. ఏ పాట తెలుసా? మన పెళ్ళిచూపులప్పుడు నీవు పాడిన పాట 'భావయామి రఘురామం'. ఎంత భావయుక్తంగా పాడిందో ఆ అమ్మాయి. ఈ జన్మలో అటువంటి పాటలు యిక వినలేను అనుకొంటున్న సమయంలో ఆ పాట వినిపించింది. ఆ పాట పూర్తయ్యేదాకా అక్కడ్నుంచి కదలాలనిపించలేదు.''

''అయితే రేపు నేనూ వస్తాను మీతో వాకింగ్‌కి''

''సరేలే. మనిద్దరం అలా ఆ యింటిప్రక్కనే గంటలకొద్దీ నిలబడి వింటూంటే చూసినవాళ్ళు మనల్ని ముసలి లవర్స్ అనుకొంటారు''

''అనుకోనీండి. మనం లవర్స్ కాకుంటే కదా'' అంటూ వంటింట్లోకి వెళ్ళి కాఫీ కప్పులతో వచ్చింది. ఉదయాన్నే తాను ఒకసారి కాఫీ త్రాగేసినా భర్త వాకింగ్‌కి వెళ్ళొచ్చాక అతనితో కలసి కాఫీ త్రాగడం ఆమెకు ఒక అనుభూతి.

మరుసటిరోజు కూడా ఆ యింటిప్రక్కన కొంతసేపు నిలబడ్డాడు మూర్తి. 'మానస సంచరరే బ్రహ్మణి మానస సంచరరే' వీనుల విందుగా ఉంది పాట. వాకింగ్ పూర్తిచేసుకొని వస్తూ చూశాడు ఆ అమ్మాయిని. ఇంటి ముందు ముగ్గు వేస్తూంది. అలా చూస్తూ నిలబడ్డాడు. చకచకా ఎన్నో రోజుల నుంచి వేస్తున్నట్టు వేస్తూంది. అంత పెద్దముగ్గు ఐదు నిమిషాల్లో పూర్తిచేసి రంగుపొడి కోసం లేచి మూర్తిని చూసింది. చిన్నగా నవ్వాడు పలకరింపుగా. గబగబా లోపలికెళ్ళి కుర్చీ తెచ్చి వేసి ''కూర్చోండి'' అంది. కూర్చున్నాడు ఏం చేయాలో తోచక.

''మీరు ఎదురింట్లో ఉంటారు కదూ. మీరు వాకింగ్‌కి వెళ్తూంటే చూస్తూంటాను. మీరు రిటైర్ అయిపోయారా?''

అవునన్నట్టు తలూపాడు.

''ఎక్కువగా యింట్లోనే కనబడుతూంటే అనుకొన్నాను. వాలంటరీ రిటైర్మెంటా?''

''అవును''

''అదే. మీరు అంత ముసలివాళ్ళలా లేరు. ఆంటీ మీకంటే యింకా యంగ్‌గా ఉన్నారు''

''శ్రీ. ఏమిటా మాటలు పెద్దా చిన్నా లేకుండా'' అంటూ జయంతి బయటకు వచ్చింది. ఆమెను చూడగానే గౌరవభావం కలుగుతుంది ఎవరికైనా. 'నుదుట బొట్టుంటే యింకా అందంగా ఉండి ఉండేది' అనుకొన్నాడు మూర్తి.

''పర్వాలేదమ్మా. చిన్న పిల్లేగా. మాట్లాడనివ్వు''

''డిగ్రీ చదివింది. ఇంకా చిన్నపిల్లేమిటి. శ్రీ, అంకుల్‌కి కాఫీ తీసుకురా'' అంది.

''అబ్బే వద్దమ్మా. నీ పని కానివ్వు'' ఆ అమ్మాయికి చెప్పాడు.

''ఉండండి బాబాయ్. నేను చేసిన కాఫీ త్రాగారంటే రోజూ నా కాఫీ కోసమే మా యింటికి వస్తారు'' అంటూ లోపలికెళ్ళింది.

''దీనికి నోరు ఎలా తగ్గించాలో నాకు అర్థం కావడం లేదు అన్నయ్యగారూ'' అంది జయంతి కోపంగా.

''ఎందుకమ్మా యిప్పటినుంచే వాళ్ళకు కట్టుదిట్టాలు. ఇంతసేపు మాట్లాడినా నా మనసు నొప్పించేలా ఏం మాట్లాడలేదే. ఆమెను ఫ్రీగా వదిలెయ్యండి. మనకంటే తొందరగా మంచి చెడ్డలు గ్రహిస్తారు ఈ కాలం పిల్లలు'' అన్నాడు మూర్తి.

''ఇదిగో బాబాయ్'' అంటూ కాఫీ తెచ్చిచ్చింది.

కాఫీ కప్పు అందుకొంటూ ''నీ పేరేమిటమ్మా'' అని అడిగాడు.

''శ్రీనిజ''

''చాలా చక్కటి పేరు. నీ తల్లిదండ్రులకు సంగీతంలోగానీ, సాహిత్యంలోగానీ అభిరుచి ఉన్నట్లుంది. అందుకే నీకా పేరు పెట్టారు''

''సరిగ్గా ఊహించారు బాబాయ్. మా అమ్మ సంగీతంలో కృషి చేసింది. మా నాన్నగారికి సాహిత్యంలో ప్రవేశం ఉండేది. ఆయన పోయాక సాహిత్యంతోబాటు సంగీతం కూడా మూగబోయింది'' అలా అంటున్నప్పుడు శ్రీనిజ కళ్ళలో నీళ్ళు కదిలాయి.

''బాధపడకమ్మా. నీవు పాటలు నేర్చుకోవడంతో సంగీతలక్ష్మి మళ్ళీ మీ యింట్లో కొలువైంది''

''లక్ష్మి కొలువయి ఉంటే ఈపాటికి దీని పెళ్ళి చేసేసేదాన్ని. ఆమెకు మామీద దయలేదు.''

''లక్ష్మీదేవి లాంటి కూతుర్ని ఎదురుగా పెట్టుకొని అలాంటి మాటలనకమ్మా. లక్ష్మి సరస్వతుల కలయికే మీ శ్రీనిజ.''

''అవునమ్మా. 'తీరైన సంపద ఎవరింట నుండు- దిన దినము ముగ్గున్న లోగిళ్ళనుండు' అన్న పాట కూడా ఉందిగా'' అంది శ్రీనిజ.

తర్వాత మూర్తి వైపు తిరిగి ''మీ పనిమనిషికి ముగ్గులు సరిగా వచ్చినట్లు లేదు బాబాయ్. రేపట్నుంచీ మీ యింటిముందు కూడా నేనే ముగ్గులు వేస్తాను. అప్పుడు మీక్కూడా బాగా డబ్బులు వస్తాయి'' అంది.

''అలాగే నీ యిష్టం. కాఫీ నిజంగానే అద్భుతంగా ఉంది. కాఫీ పొడితోబాటు నీ చురుకుదనం కూడా కలిపావా ఏమిటి?'' అన్నాడు మెచ్చుకోలుగా.

అతని మెప్పునకు ఎంతో సంతోషించింది శ్రీనిజ.

కొద్దిరోజుల్లోనే మూర్తి, సరళలకు బాగా దగ్గరైంది శ్రీనిజ. రోజూ వాళ్ళింటికి వచ్చి కబుర్లు చెప్పడం, సరళకు పనిలో సహాయం చేయడం, ఇంటిముందు ముగ్గులు వేయడం, క్రొత్తక్రొత్త స్వీట్స్ చేయడం, పాటలు పాడటం, ఒకటేమిటి వాళ్ళిద్దరికీ కూతురు లేని లోటు శ్రీనిజ తీరుస్తోంది. మూర్తి తన మిత్రుడి కొడుకు ప్రారంభించిన ప్రైవేటు స్కూల్లో శ్రీనిజకు టీచరు ఉద్యోగం యిప్పించాడు.

ఆరోజు ఆదివారం. సరళకు జ్వరం వస్తే శ్రీనిజ వచ్చి వంట చేసింది. ఆమెతో మాట్లాడుతూ మూర్తి సహాయం చేశాడు. భోజనానికి కూర్చున్న మూర్తికి శ్రీనిజే వడ్డించింది.

''అబ్బ. ఇంత రుచికరమైన వంట నా జీ

తంలో తినేలేదు''

''ముఖస్తుతి వద్దు బాబా…''

''నిజమమ్మా. సరళకు కో… వచ్చినాసరే. అయినా యిన్ని వి…లు ఎలా నేర్చుకొన్నావమ్మా''

''అమ్మ ఉద్యోగం చేస్తూంది కనుక తప్ప విపరిగా నేను వంట చేయవాల్సి వచ్చేది. అలాగే

వడ్డీతో కలిపి అరవై వేలదాకా రావచ్చు. ఏదో భగవంతుడి దయవల్ల అదే కంపెనీలో నాకు ఉద్యోగం యిచ్చారు. అయితే వాళ్ళిచ్చే జీతం యిల్లు గడవటానికి, దీని చదువులకు సరిపోయింది. నేను దాచిపెట్టింది ఏమీలేదు.

డండి''

మూర్తి తన స్నేహితుడితో మాట్లాడటం, వాళ్ళు అమ్మాయిని చూడ్డానికి వస్తాననడం జరిగింది. ఓ మంచిరోజు పెళ్ళిచూపులు జరిగాయి. అమ్మాయిని చూశాక మూర్తి మెల్లగా పెళ్ళికొడుకు కిశోర్‌ని అడిగాడు- అమ్మాయి ఎలా వుందని.

''మీరు సెలక్షన్ చేస్తే నచ్చకుండా ఉంటుందా. బాగా నచ్చింది'' అన్నాడు. వాళ్ళు కట్నం విషయం మాట్లాడుతున్నప్పుడు మూర్తి దంపతులు కావాలనే తమ యింటికి వచ్చేశారు. వాళ్ళంతా వెళ్ళిపోయాక తొమ్మిది గంటలకు వాళ్ళింటికి వెళ్ళాడు మూర్తి. తల్లీ కూతుళ్ళిద్దరూ …సంగా కూర్చుని ఉన్నారు.



మప్తేసింది. నెసెసిటీ యీజ్ …దరాఫ్ ఇన్వెన్షన్'' అంది.

''గుడ్. మువ్వా యిక్క… భోం చేయకూడదూ?''

''వద్దు బాబాయ్. నేను అ…మ్మతో మధ్యాహ్నాలు భోంచేసేది ఆదివారాల్లోనే. నే…నా లేకుంటే అమ్మ ఒంటరిగా ఫీలౌతుంది''

''నీ నాన్నను పోగొట్టుకో…వటం మీ అమ్మ దురదృష్టమయితే, నీలాంటి కూతు…ర్ని కన్నందుకు మీ అమ్మ చాలా అదృష్టవంతురాల…మ్మా. వెళ్ళు తల్లీ'' అన్నాడు మూర్తి.

ఒకరోజు శ్రీనిజ తల్లితో శ్రీనిజ పెళ్ళి విషయం అడిగాడు మూర్తి.

''ఆయన ప్రైవేటు కంపె…లో పనిచేసేవారు కాబట్టి ఆయన కూడబెట్టింది ఏమీ లేదు. పి.ఎఫ్ పాతికవేలు వచ్చింది. అది బ…ంకులో దాచాను. ఆడపిల్ల పెళ్ళంటే ఎంత ఖర్చవుతుందో మీకు తెలియనిది కాదు'' అంది జయంతి.

''ముందు మనం సంబంధాలు చూద్దాం. అన్నీ కుదిరాక అప్పుడు ఆలోచిద్దాము డబ్బు సంగతి''

''అలాగే చూద్దామన్నయ్యా. మీరే అంత శ్రద్ధ తీసుకొంటున్నప్పుడు నేనెందుకు కాదనాలి''

''నా స్నేహితుడి కొడుకు బి.టెక్ చదివి మంచి కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వాడికి చదువుకున్న, ఉద్యోగం చేయని అమ్మాయి కావాలిట. మన శ్రీ…జ అతడికి నచ్చుతుందని నా నమ్మకం. అమ్మాయి… ప్రైవేటు స్కూల్లో ఉద్యోగం కనుక పెళ్ళయ్యాక ఎటూ మానేయక తప్పదు. మీరు సరే నంటే నేను వాళ్ళతో మాట్లాడతాను.''

''నాకేం అభ్యంతరం లేదు. తప్పకుండా మాట్లా

**సి.ఎన్. చంద్రశేఖర్**

''కంగ్రాట్స్ శ్రీనిజా. అబ్బాయికి నీవు నచ్చావట'' అన్నాడు సంతోషంగా.

''కానీ మేమిచ్చే కట్నం వాళ్ళకు నచ్చలేదు బాబాయ్'' అంది నిరుత్సాహంగా.

''ఏమ్మా.. ఏం జరిగింది?'' జయంతిని అడిగాడు.

వాళ్ళు యాభై వేలు కట్నం అడిగారని, తాను తన పరిస్థితి చెబితే అంతకంటే తక్కువకు తాము ఒప్పుకోమని, ఏ విషయం వారం రోజుల్లో తెలియజేయమన్నారని చెప్పింది జయంతి.

''చెప్పేయండన్నయ్యా. మాకు అంత తాహతు లేదని, యీ సంబంధం వదులుకొంటున్నామని''

''చూద్దాం. వారం రోజులు గడువుందిగా. మీరు బాధపడకండి. ఈ సంబంధం కుదరవచ్చు. కుదరకుంటే యింకా మంచి సంబంధం దొరకవచ్చు. అన్నట్టు మీకు అన్నయ్యలు ఎవరూ లేరా''

అని జయంతిని అడిగాడు.

''వరుసకైతే ఉన్నారు. అవసరానికైతే లేరు''

''సరే చూద్దాం. ఇప్పటికే ఆలస్యమైంది. మీరు భోంచేయండి'' అని, ''శ్రీనిజా. నీకు అబ్బాయి నచ్చాడామ్మా'' అని అడిగాడు.

నచ్చాడన్నట్టు తలూపింది.

★ ★ ★

మూడురోజుల తర్వాత సరళతో అన్నాడు మూర్తి.

''సరళా. నీతో ఒక విషయం మాట్లాడాలి. కొద్దిసేపిలా కూర్చో''

''శ్రీనిజ పెళ్ళి విషయంగా. చెప్పండి'' అంటూ కుర్చీలో కూర్చుంది.

''నీకెలా తెలుసు?'' ఆశ్చర్యంగా అడిగాడు మూర్తి.

''ఏమండీ! మన పెళ్ళయి పాతికేళ్ళయింది. మీ మనసు గురించి నాకు తెలియదా''

''నిజమే. నేను శ్రీనిజ గురించే ఆలోచిస్తున్నాను. కుందనపు బొమ్మలాంటి అమ్మాయి కోడలిగా వస్తూంటే యాభై వేలు కట్నం అడుగుతున్నారు''

''పోనీ, మీ ఫ్రెండ్‌తో మాట్లాడి చూడకూడదూ ఒకసారి''

''వద్దు. డబ్బు విషయంలో, స్నేహాలు, బంధుత్వాలూ చెడేది. ఆ విషయం అతనితో ఏమీ మాట్లాడకూడదనుకొన్నాను. అయితే వాళ్ళ అత్యాశకు మాత్రం నాకు విచారం కలుగుతూంది''

''అంతా మీలాగా కట్నం తీసుకోకూడదు అనుకొని వుంటే ఈ దేశంలో ఆడపిల్లల తండ్రులంతా హాయిగా ఉండేవారు''

''నా ప్రయత్నం కూడా అదే. మనకు వీలయినంత సహాయం చేసి ఓ ఆడపిల్ల తల్లిని హాయిగా ఉంచుదాం.''

''అయితే ఎంత యిద్దామని మీ ఉద్దేశ్యం''

''ఆ యాభై వేలూ యిద్దామనుకొంటున్నాను''

''యాభై వేలా''! ఆశ్చర్యంగా నోరు తెరిచింది.

''నువ్వు ఆశ్చర్యపోతావని తెలుసు. చూడు సరళా. నేను వి.ఆర్.ఎస్ తీసుకొన్నాక దాదాపు పద్నాలుగు లక్షలు నాకు వచ్చింది. నేను పనిచేయని మూడు సంవత్సరాల జీతంతోపాటు అప్పట్నుంచే పెన్షన్ కూడా యిస్తున్నారు. నాకు కష్టపడకుండా వచ్చే డబ్బు అంత ప్రియం కాదని నీకూ తెలుసు. అందులో కొంతైనా ఓ మంచిపనికి వినియోగిద్దామని నా ఆలోచన. మనిద్దరి జీవనానికి నా పెన్షన్, బ్యాంకు యిచ్చే వడ్డీ సరిపోతుంది. ఉన్న ఒక్క కొడుకూ, కోడలూ బాగా సంపాదించుకొంటున్నారు. ఓ యాభై వేలు వాళ్ళకిస్తే మనకి తరిగిపోయేది ఏం లేదుగా!''

''ఏమో. నాకు మనసు రావడం లేదండీ. పోనీ పదో, ఇరవయ్యో ఇవ్వండి. మనకు యిప్పుడు డబ్బులు ఉన్నమాట నిజం. రేపేం అవసరం వస్తుందో ఎలా ఊహించగలం?''

''నేను ఈరోజు గురించే ఆలోచిస్తాను. రేపటి సంగతి ఆ భగవంతుడికి వదిలేస్తాను. ఆ విషయం నీకూ తెలుసు.''

''సరే మీ యిష్టం''

''నేను ఎలాగైనా యిద్దామనే నిర్ణయించుకొన్నాను. నువ్వూ బాగా ఆలోచించి మనస్ఫూర్తిగా యిందులో పాలుపంచుకుంటేనే నాకు సంతోషం. శ్రీనిజ మనతో ఎంతగానో కలిసిపోయింది. నువ్వూ ఆమెను కూతురులాగా చూసుకొంటున్నావు. ఓ మంచిపని యిచ్చే తృప్తిముందు డబ్బిచ్చే తృప్తి ఎంత?''

''నేనూ మనస్ఫూర్తిగా ఒప్పుకొంటున్నాను. సరేనా?'' అంది సరళ నవ్వుతూ.

''గుడ్. రేపు జయంతిగారితో మాట్లాడతాను.''

మూర్తి చెప్పింది విని మొదట ఒప్పుకోకపోయినా సరళ కూడా నచ్చచెప్పడంతో జయంతి ఒప్పుకొంది.

''ఈయన డబ్బు యిచ్చిన విషయం మన నలుగురి మధ్యే ఉండిపోవాలి. లేకుంటే అనవసరపు యిబ్బందులుంటాయి'' అంది సరళ.

శ్రీనిజ పెళ్ళిలో ఉత్సాహంగా పాలుపంచుకొన్నారు మూర్తి దంపతులు. అత్తగారింటికి వెళ్ళేముందు మూర్తి యింటికొచ్చి యిద్దరికీ నమస్కారం చేసింది శ్రీనిజ.

''బాబాయ్. మీరు చేసిన సహాయం నా జీవితంలో మర్చువలేను. నా తల్లిదండ్రుల తర్వాత అంత టిస్థానంలో మీ యిద్దర్నీ ఉంచుకొన్నాను నా మనసులో'' అంది కళ్ళనీళ్ళతో. సరళా మూర్తులకు కూడా ఏడుపు వచ్చింది- ఆమె దూరమవుతున్నందుకు బాధతో.

కొద్దిరోజుల తర్వాత జయంతి వచ్చి చెప్పింది.

''అన్నయ్యగారూ, అల్లుడికి అమెరికాలో మంచి ఉద్యోగం దొరికిందట. ఈ గురువారం యిద్దరూ బయలుదేరుతున్నారట. నేను దాన్ని హైదరాబాద్ అయినా పంపగలనా అనుకొనేదాన్ని. ఏకంగా అమెరికాకే వెళ్తోంది అది. ఇదంతా మీ చలవే'' అంది.

''అంతా మీరు, మీవారు చేసిన మంచిపనుల ఫలితమేనమ్మా. మేము నిమిత్తమాత్రులం'' అన్నాడు మూర్తి.

ఆర్నెల్ల తరువాత మూర్తికి ఉత్తరం వస్తే తీసి చదివాడు. శ్రీనిజ భర్త కిషోర్ రాశాడు.

''అంకుల్,

నన్ను ఎత్తుకొని ఆడించినవారు మీరు. మీ గొప్ప మనసుతో నన్ను తల దించుకునేలా చేశారు. ఆరోజే నన్నెందుకు తిట్టలేదు అంకుల్ మీరు. అమ్మా నాన్నా, మీరు మాట్లాడి యీ సంబంధం స్థిరం చేశారనుకొన్నాను కానీ మీ కష్టార్జితం మాకిచ్చారని శ్రీనిజ చెప్పేదాకా నాకు తెలియదు.

ఈ క్షణమే యాభై వేలకు సరిపడా డాలర్లు మీకు పంపగలను. అలా చేస్తే ఓ మంచి పనికోసం అంత డబ్బును తృణప్రాయంలా భావించిన మిమ్మల్ని అవమానించినట్లే అవుతుంది. అందుకే చెప్తున్నాను. భవిష్యత్తులో మీకే అవసరం వచ్చినా మీకోసం, మీ సేవ కోసం నేనున్నానని మరచిపోకండి. మీ శ్రీనివాస్‌తోపాటు నన్నూ మీ కొడుకులా భావించండి. మీరు 'మా మనిషి' అనుకోవడమే మాకెంతో గర్వంగా ఉంది.

శ్రీనిజ తను పనిచేసిన స్కూల్లో ఓ టీచరు కూతురికి కేన్సర్ ఆపరేషన్ అవసరమని, వాళ్ళు డబ్బులేక వైద్యం చేయించలేకపోతున్నారని చెప్పింది. మీరిచ్చిన స్ఫూర్తితో నేను ఇరవై వేలు శ్రీనిజ అమ్మగారికి పంపి, వారికి నావంతు సహాయం అందజేయమన్నాను. ఇటువంటి పనులకు ముగింపు ఉండకూడదు. ప్రారంభం మాత్రమే ఉండాలి. మీతో ప్రారంభమైన యీ చైను కొనసాగుతూనే ఉండాలి.

మీకు, ఆంటీకి మా యిద్దరి నమస్కారములు.

ఇట్లు

మీ

కిషోర్''

ఉత్తరం చదివిన సరళకు కూడా ఎంతో సంతోషం అయ్యింది. ''మూర్తిగారూ ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యూ'' అంది మనస్ఫూర్తిగా. ★

